

# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 25, ఏప్రిల్ 2025

4 పేజీలు




## ఉగ్రవాద దాడిలో పర్యాటకుల మృతి బాధాకరం

**" మోదీ చర్యలపై దేశ ప్రజల హర్షం"**
**మోదీ అండగా భారత దేశంలో ప్రజలు**

**టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు మరియు రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్**

**జి. నరసింహ యాదవ్,**







జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాద దాడిలో పర్యాటకుల మృతి ఎంతో బాధాకరమని తిరుపతి జిల్లా టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాద దాడిలో మరణించిన కుటుంబాలను విశాఖలో సీఎం చంద్రబాబు పరామర్శించి ఓదార్చిన విషయాన్ని గుర్తు చేశారు.. జరిగిన ఘటనపై మోదీ నాయకత్వంలోని క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలంతా హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. దాడిలో మరణించిన వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. పక్క దేశాలతో భారతదేశం ఎంతో సఖ్యంగా ఉంటోందని, అయితే పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సైన్యం కూడా కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పర్యాటకులపై దాడికి తెగబడడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో జరిగిన దాడుల్లో మతం, కులం పేర్లు తెలుసుకొని మరి వారిని కాల్చి చంపడం దారుణమైన చర్య అని అన్నారు. ఉగ్రదాడిపై భారతదేశంలో పాటు ఇతర దేశాలు కూడా కలిసి ఉక్కు పాదం మోపేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సైన్యం కూడా ఎంతో కష్టించి పనిచేస్తుందన్నారు. సైన్యానికి దేశ ప్రజలంతా కూడా మద్దతు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, మాజీ కౌన్సిలర్ హేమంత్ యాదవ్, మాజీ గంగమ్మ గుడి బోర్డు మెంబర్ సుధాకర్ రెడ్డి, టిడిపి నేతలు సుబ్బు యాదవ్, ఎస్.కె శ్రీధర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలలో చేతివృత్తుల నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యం: పులివర్తి సుధా రెడ్డి

**ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ప్రారంభం: పాకాల**

గ్రామీణ ప్రాంతాలలోని మహిళలకు చేతివృత్తులపై నైపుణ్యతను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి అన్నారు. గురువారం పాకాల మండలంలోని దామలచెరువు, రమణయ్య గారి పల్లి గ్రామాలలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఆమె ప్రారంభించారు. మహిళలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన చేతివృత్తులపై నైపుణ్యతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం బీసీ కార్పొరేషన్ ద్వారా గ్రామాలలో మహిళలందరికీ చేతివృత్తులపై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకొని, స్వయం ఉపాధిని ఏర్పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, మహిళలు, కూటమి పార్టీలకు చెందిన మహిళ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

**రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**విభిన్న ప్రతిభావంతులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ప్రభుత్వ ధ్యేయం**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి, ఏప్రిల్ 24 మనం న్యూస్: విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు గురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నందు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ తదితర పరికరాలను అందజేశారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ట్రై సైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ వంటి పరికరాలను వారికి అందజేయడం జరుగుతుందన్నారు ఈ పరికరాలన్నీ విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజులలో అర్హత ఉన్న వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు విభిన్న ప్రతిభావంతులకు ఇచ్చే ఈ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు విభిన్న ప్రతిభావంతులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదని వీరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు

ప్రతి వ్యక్తిలో ఒక ప్రత్యేకత నైపుణ్యం ఉంటుందని విభిన్న ప్రతిభావంతులలో ఎంతో నైపుణ్యం గలవారు ఉన్నారని అన్నారు సమాజంలో ఉన్నత స్థాయిలో జీవించుటకు విభిన్న ప్రతిభావంతులకు వైకల్యం అడ్డుకాదని పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునన్నారు

అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఇది విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ప్రభుత్వ పథకాలన్నీ విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు.




## తాగునీటి ఎద్దడిని అరికట్టండి: ఎంపీపీ రెడ్డమ్మ

**పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేద్దాం: జడ్పిటిసి కరుణాకర్ రెడ్డి**

చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 24 మనం న్యూస్: ఈ ఏడాది వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా తాగునీటి ఎద్దడిని అరికట్టాలని ఎర్రవారిపాలెం మండలం ఎంపీపీ రెడ్డమ్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఎంపీపీ రెడ్డమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం స్త్రీ శక్తి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ఖాదర్ బాషా మాట్లాడుతూ రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీవో మహేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీల సంఖ్యను పెంచి, సకాలంలో కూలీల కు వేతనం చెల్లిస్తున్నట్లుగా తెలిపారు. మినీ గోకులాలకు త్వరలోనే బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లుగా తెలిపారు. ఏపీఎం తిరుమల రాజు మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తి సంఘాల ద్వారా ఆర్థిక రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు స్వయం ఉపాధి కల్పనకు అవకాశాలు కల్పిస్తున్నట్లుగా తెలిపారు. జడ్పిటిసి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. రాజకీయాలు ఎలక్షన్ల వరకే అని, ఆ తర్వాత అభివృద్ధే ధ్యేయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు పెండింగ్ బిల్లులను ప్రజలకు వెంటనే చెల్లించాలని కోరారు. తాహసిల్దార్ పరమేశ్వరరావు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు నిర్వహించి భూ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో అరుణమ్మ మాట్లాడుతూ సంక్షేమ పథక ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు సర్పంచులు మధు ఓబులేష్ రమేష్ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ దేశాన్ని వెంటనే ఉగ్రవాద దేశంగా ప్రకటించాలి.

**కోలా ఆనంద్.**



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 24,మనం న్యూస్.పాకిస్తాన్ దేశాన్ని వెంటనే ఉగ్రవాద దేశంగా ప్రకటించాలని బీజేపీ కార్యదర్శి కోలా ఆనంద్.డిమేండ్ చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో నాలుగు మాడా వీధుల్లో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శనలు చేశారు. జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం వద్ద అమాయకులైన పర్యాటకులపై విచక్షణారహితంగా పాకిస్తాన్ ఉగ్ర మూకలు జరిపిన కాల్పులను బీజేపీ నేత కోలా ఆనంద్ ఖ%శీ%డించారు. మారణకాండలో ప్రాణాలు కోల్పోయిన వారికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం, బీజేపీ నాయకులు, భజరంగదళ్, విశ్వహిందూ పరిషత్, వివిధ కులాల సంఘాల పెద్దలు, పట్టణ ప్రముఖులతో కలసి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ గారు నేతృత్వంలో పహల్గాం ప్రాంతంలో ఉగ్ర మూకలు దాడుల్లో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిని, సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని కోలా ఆనంద్ అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, కండ్రిగ ఉమ, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, జీవి అమర్నాథ్, పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, తిరుమలశెట్టి నరేష్, బాగీర్తి వెంకటేష్, సొట్ట సుకుమార్, రామ్ ఉమా సింగ్, ప్రజ్ఞశ్రీ, బొక్కసం కిరణ్ మణి, బొక్కసం యుగంధర్, వెంకట సుబ్బయ్య, ఇమ్మిడీశెట్టి మోహన్, హుకీం సింగ్, శివ కుమార్, వెంకటరాయులు, కయ్యూరు తులసీ, వెంగళతూరు నాని, పసుపులేటి నాగశేషు, మామండూరు పోలి రెడ్డి, పవన్, సంఘ నేతలు బాల సుబ్రమణ్యం, శాండీ, మంగిరెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, నాగరాజు రెడ్డి, జగదీష్, సురేష్, సుబ్రమణ్యం, దొరబాబు, శివా, ఏపీ సీడ్స్ నేతలు నాంబాకు ఈశ్వర్ రెడ్డి, పి. గురయ్య, వెంకటేష్ రెడ్డి, హరి, తదితరులు పాల్గొన్నారు.



## టీటీడీకి ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళం

తిరుమల,ఏప్రిల్24,మనం న్యూస్: మహారాష్ట్రకు చెందిన బిగాస్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం రూ. 1.40 లక్షలు విలువైన బిగాస్ సి12 మాక్స్ 3.0 ఎలక్ట్రిక్ స్కూటర్‌ను టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట డిప్యూటీ ఈవో లోకనాథంకు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ దుర్గేష్ గుప్తా స్కూటర్ తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డీఐ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ ను కలిసిన తిరుపతి రూరల్ ఎంపీటీసీలు






**ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో విజయంపై అభినందనలు**

**మోహిత్ రెడ్డికి వెన్నుదన్నుగా నిలబడాలని సూచించిన జగన్**

తిరుపతి ఏప్రిల్ 24 మనం న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరుపతి రూరల్ మండలంకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్ లతో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు గురువారం కలిశారు. ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి నిజాయతీగా నిలబడి మద్దతు తెలిపిన ప్రతి ఒక్క ఎంపీటీసీని జగన్ అభినందించారు. అంతకు ముందు ఎంపీటీసీలను స్థానిక కూటమి పార్టీల నేతలు ఎలా ప్రలోభపెట్టారు అన్న విషయాలను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జగనన్నకు వివరించారు. అనంతరం జగన్ ప్రతి ఒక్క ఎంపీటీసీ త్యాగాన్ని గుర్తు చేసుకుని అధికార పార్టీ నేతలు ఎన్నిరకాలుగా ప్రలోభాలకు గురిచేసినా పార్టీ కోసం గట్టిగా నిలబడి పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపడం శుభ పరిణామన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో చంద్రగిరిని మళ్లీ వైఎస్ఆర్ సీపీ ఖాతాలోకి తీసుకురావాలని, అప్పటి వరకు వీరోచితంగా పోరాడాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామ స్థాయిలో ప్రజలకు తెలియపరచాలన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడుగా మీ అందరికీ సుపరిచితుడుగా కష్టపడటానికి సిద్ధంగా వున్నాడని, అతనికి అండగా నిలబడాలన్నారు. అనంతరం పలువురు ఎంపీటీసీలు జగనన్న వద్దకు వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తమకు అన్ని విధాలుగా అండగా నిలబడ్డాడని, ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటారని ఆయన నాయకత్వంలో పార్టీ బలోపేతానికి పనిచేస్తామన్నారు. అనంతరం సర్పంచ్ లు, పార్టీ నేతలతో కూడా జగన్ ఆత్మీయంగా మాట్లాడుతూ చెవిరెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న మీరంతా పోరాటయోధులన్న విషయం తమకు తెలుసునని చెబుతూ అందరినీ అభినందించారు. చివరగా తిరుపతి రూరల్ ఎంపీపీగా గెలిచిన మూలం చంద్రమోహన్ రెడ్డిని అభినందించారు.

## అమాయకుల పై ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య

**పహల్గాం ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన వైఎస్సార్ సిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్**



రాయచోటి ఏప్రిల్ 23 మనం న్యూస్ :జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం లో పర్యాటకుల పై ఉగ్రవాదుల దాడి చేయడం చాల బాధాకరం అన్నారు వైఎస్సార్ సిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్.పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిని వారు తీవ్రంగా ఖండించారు దాడిలో మృతి చెందిన వారికీ తన సంతాపాన్ని తెలిపారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేసారు గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని అల్లాను మన స్పూర్తిగా ప్రార్థిస్తున్నన్నారు దాడికి పాల్పడిన వారికీ తగిన బుద్ధి చెప్పేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు.

# గ్రామ పంచాయితీల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం: ఎంపీడీవో ఇందిరమ్మ.

**ఆర్ సి పురం లో ఘనంగా జాతీయ. పంచాయతీరాజ్ దినోత్సవం**

**పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించిన నేతలు.**



రామచంద్రపురం: దేశానికి పట్టుకొమ్మలైన గ్రామ పంచాయతీల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో ఇందిరమ్మ అన్నారు, గురువారం మండలంలోని చుట్టుగుంట రామాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కె సుబ్రహ్మణ్యం రెడ్డి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. సర్పంచ్ కే సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరి సహకారం అందించాలని కోరారు. టిడిపి సీనియర్ నాయకుడు కొట్టె నరసింహారెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో అభివృద్ధి కుంటి బడిందన్నారు.. కూటమి ప్రభుత్వ హయాంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు నేరుగా గ్రామ పంచాయతీల అకౌంట్లో జమ చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు గ్రామీణాభివృద్ధి కోసం సీసీ రోడ్లు, మురికినీటి కాలువల నిర్మాణం, తాగునీటి పథకాలు, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని కొనియాడారు. పంచాయతీ కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సి రామాపురం గ్రామపంచాయతీని సమస్యల రహిత పంచాయితీగా తీర్చిదిద్దడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఇంటి పన్ను, తాగునీటి కనెక్షన్ పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ప్రజలను కోరారు. పంచాయతీలోని గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, ఈ వేస్ట్ సేకరణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను, సిబ్బందిని, స్థానిక టిడిపి నాయకులు

# పదిలో ఎదురు లేని అంగళ్లు జడ్పీ హైస్కూల్...!!

**నియోజక వర్గంలోనే ఫస్ట్**

**హెడ్మాస్టర్ సుండుపల్లి నాగలక్ష్మికి అభినందనల వెల్లువ**





కురబలకోట, ఏప్రిల్ 24, మనం న్యూస్: మండలంలోని అంగళ్లు జడ్పీ హైస్కూల్ పది ఫలితాల్లో అన్ని స్కూళ్లను వెనక్కి నెట్టి ముందుకు దూసుకు వచ్చింది. అంతేకాదు తంబళ్లపల్లె నియోజక వర్గంలోని జడ్పీ హైస్కూళ్లలో మొదటి స్థానం సాధించింది. నెంబర్ వన్ స్థానంలో నిలబడింది. తిరుగు లేని విధంగా ఎదురులేని స్కూల్ గా గుర్తింపు తెచ్చుకుంది. అంతేకాకుండా మండ లంలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సైతం ఈ స్కూల్ దక్కించుకుని తలతిప్పి చూసేలా చేసింది. అందరిని..ఔరా అనిపించింది. ఈ ఫలితాలతో మండలంలోని ఇతర ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ కు, ప్రైవేట్ స్కూళ్లకు దిమ్మ తిరిగిపోయింది. హైస్కూల్ కమిటీ చైర్మెన్ గుర్రాల వెంకటాద్రి కుమార్తె గుర్రాల భవ్యశ్రీ 600కు 582 మార్కులు సాధించి ఇటు మండలంలోను అటు నియోజక వర్గంలోను టాప్ స్థానంలో నిలచింది. ఇదే హైస్కూల్ కు చెందిన ఆర్. మనోజ్ కుమార్ రెడ్డి 568, జి. వైష్ణవి 568, ఎస్. అసీఫా 567,మాలతి 560,కీర్తి 556,వహిత 554,తేజశ్రీ 553తో పాటు హారిక, అసిఫా ఖాన్, రెడ్డి అఫ్రిన్, లక్కీ, అర్చిత, అరిఫా, జబీనా, సమీర తదితరులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. పదిలో ఆద్భుత ఫలితాలకు కారణమైన అంగళ్లు జడ్పి హైస్కూల్ హెడ్మాస్టర్ సుండుపల్లి నాగలక్ష్మిని, అధ్యాపకులను పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ సుండుపల్లి నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి రోజు మోడల్ టెస్టులు నిర్వహించడం, ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్స్, టీచర్ల ప్రత్యేక శ్రద్ధ తదితర కారణాల వల్ల ఈసారి హైస్కూల్ విద్యార్థులు పదిలో రాణించినట్లు ఆమె తెలిపారు. చదువులు కొనవద్దని ఉచితంగా ప్రభుత్వ స్కూళ్లతో మెరుగైన విద్యాబోధన ఉంటుందనడానికి పది ఫలితాలే నిదర్శనమన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు ఎంఈఓలు ద్వారకనాథ్, శ్రీనివాసులు ఇక్కడి అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. పది ఫలితాల్లో అందరికీ ఆదర్శంగా నిలిచిన ఈ హైస్కూల్ ను తల్లిదండ్రులు, గ్రామస్థులు తెగ మెచ్చుకుంటున్నారు. హెడ్మాస్టర్ సుండుపల్లి నాగలక్ష్మిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ స్కూల్ లో విద్యార్థులను చేర్చడానికి తల్లిదండ్రులు ఎంతగానో ఆసక్తి చూపుతుండడం విశేషం.

# తిరుమలలో హై అలర్ట్

**అలిపిరి చెక్ పాయింట్ మరియు ఘాట్ రోడ్డులో క్షుణ్ణంగా తనిఖీలు**

**ఆక్టోపస్ సిబ్బంది వందమందితో మాక్ డ్రిల్**





తిరుమల,ఏప్రిల్24,మనం న్యూస్ : జమ్మూకాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో హై అలర్ట్ ప్రకటించారు. తిరుమల కొండతో పాటు తిరుపతిలో కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. తిరుపతి నుండి తిరుమల కు వెళ్లే ఆలిపిరి చెక్‌పోస్టు, ఘాట్ రోడ్లలో పోలీసులు,టీటీడి భద్రతా సిబ్బంది వాహనాలు, లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు, టీటీడీ విజిలెన్స్ అధికారులు తెలిపారు. కీలక ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించి పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశారు. అలిపిరి టోల్‌గేట్ నుంచి తిరుమల శ్రీవారి ఆలయం వరకు సెక్యూరిటీ సిబ్బంది, అక్టోపస్, పోలీసు బృందాలు మోహరించాయి.

భక్తులు శాంతియుతంగా, అంతరాయం లేకుండా శ్రీవారి దర్శనానికి వెళ్లేలా భద్రతా అధికారులు శ్రీవారి ఆలయం, చుట్టుపక్కల రౌండ్-ది క్లాక్ పర్యవేక్షణను నిర్వహిస్తున్నారు.

ఉగ్రవాదుల నుంచి ముప్పు పొంచి ఉందనే నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కూడా అప్రమత్తమైంది. శ్రీవారి ఆలయ పరిసరాల్లోనూ భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు.మరోవైపు ఆక్టోపస్ దళం కూడా అప్రమత్తమైంది. ఉగ్రవాదులు చొరబడినప్పుడు ఎలా ఎదుర్కోవాలి భక్తులను ఎలా రక్షించాలి అనే విషయాలను గురువారం తిరుమలలోని సుదర్శన్ భవనం వద్ద వంద మందితో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్లో అక్టోపస్, పోలీస్, విజిలెన్స్, మెడికల్ టీమ్ పాల్గొని ఉగ్రదాడిని ఎలా సమర్థవంతంగా ఎదుర్కోవాలని భక్తులకు అవగాహన కల్పించారు.

# ముగ్గురు ముద్దాయిలకు యావ జీవకారాగారి శిక్ష

శ్రీకాళహస్తి ఏప్రిల్ 24, మనం న్యూస్, ఏర్పేడు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.15,000/- ల జరిమానా. తీర్పు వెలువరించిన శ్రీకాళహస్తి 12వ జిల్లా అదనపు కోర్టు గౌరవ జడ్జి శ్రీ ఎం. శ్రీనివాసులు నాయక్ గారు.తన అన్న ఇంటి స్థలం కొరకు ఆడపడుచుఅన్న భార్య వదిన అయిన మఠం సుబ్బమ్మ ను (ఆడపడుచు) %ూ%1 గుంటి కోళ్ల సుజాత, సూర కత్తి తో పొడచి హత్య గావించినట్లు అలాగే %ూ%2 గుంటి కోళ్ల వెంకటేష్, %ూ%3 మఠం రవ్వల రాణమ్మ ఇద్దరూ ప్రోత్సహించినట్లుగా లికేసు నిరూపణకు కృషిచేసిన ఏర్పేడు %ూ% పోలీసులు, పీపీ, కోర్టు కోర్టులైజన్ ఆఫీసర్ లను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ %ు%. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.,లి కేసు వివరాలు:లి

ఏర్పాటు పోలీస్ స్టేషన్ పరిధిలోని చెల్లూరు గ్రామానికి చెందిన %వీ.ఝుస్త్రస్త్రుఖుష్ట్రాస్త్రవ 20 11-05-2017 తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ముసలిపేడు గ్రామానికి సంబంధించిన మఠం రవ్వల రాణమ్మ కుమారుడు బాలసుబ్రమణ్యం మరియు మఠం సుబ్బమ్మ తన తల్లిదండ్రులని తన చిన్నప్పుడే వారిరువురు మనస్పర్ధలువలన విడిపోయి తన తల్లితోపాటు తల్లిగారి ఊరైన చెల్లూరులో కాపురం ఉంటున్నట్లు తన తండ్రి గారికి ముసలిపేడులో ఇంటి జాగా ఉన్నట్లు తన తండ్రి అనారోగ్యంతో చనిపోయినట్లు ఆ సమయంలో తన తల్లితో కలిసి ముసలిపేడుకు వెళ్లి కర్మ క్రియలు నిర్వహించుటకు వెళ్ళగా అక్కడ తన మేనత్త సుజాత (%ూ%1), సుజాత భర్త వెంకటేష్ (%ూ2) %అవ్వ రాణమ్మ (%ూ%3) అడ్డుపడి కర్మ క్రియలు మమ్మల్ని చేయనీయకుండా పంపి వేసినారని కర్మ క్రియలు మేము చేసినట్లయితే మా నాన్నగారి ఇంటి స్థలం అడుగుతామని అడ్డుపడినట్లుగాను 11-05-2017 తేదీన ముసలిపేడు లో మా దాయాదులైన బాబు, మరియు హరి ల కర్మ క్రియలు కు నన్ను మా అమ్మగారిని విజయమ్మ పిలువగా నేను మా అమ్మ తో కలిసి కర్మ క్రియలకు ముసలిపేడు వెళ్ళగా అచ్చట మా మేనత్త ఆమె భర్త మరియు మా అవ్వగారు ముగ్గురు కలిసి మా అమ్మ పై మరియు తన పైన గలాటా కు వచ్చి మరలా మీరెందుకు ముసలిపేడుకు వస్తున్నారు అని జగడాలు వేసుకున్నట్లుగా అక్కడ పెద్ద మనుషులు సర్ది చెప్పి వారిని పంపి వేసినట్లుగా, మరలా మేమంతా ముసలపేడు చెరువు కట్ట వద్ద కర్మ క్రియల్లో ఉండగా మా మేనత్త సుజాత తన బొడ్డులో సూర కత్తి పెట్టుకుని వచ్చి తన అమ్మని వెనుక వైపు నుండి ఎడమ డొక్కలో పొడిచినట్లుగాను, తనను కూడా పొడి చేయమని తన అత్తగారి భర్త వెంకటేశు మరియు రానెమ్మలు ప్రోత్సహించినట్లుగాను, అదే రోజు రోజు సాయంత్రం తిరుపతిలోని రుయా హాస్పిటల్ లో తన అమ్మగారు చికిత్స పొందుతూ మరణించినట్లు గాను ఫిర్యాదు ఇచ్చినాడు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి %ూ×% వెంకటరమణ గారు

ఈ దినం 24-04-2025 వ తేదీన సదరు కేసులోని 3 ముద్దాయులపై %ఖ/వవష 302 =/ఔ 109 ఞాజ%, కింద నేరం రుజువైనందునఅందరికీ యావజ్జీవ కారాగార శిక్ష, మరియు ఒక్కొక్కరికి 15-000/- రూపాయలు ఫైన్ విధిస్తూ శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా గౌరవ జడ్జి శ్రీ %వీ%. శ్రీనివాసులు నాయక్ వారు తీర్పు చెప్పినారు. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ గారు అభినందించి అన్ని కేసులలో కూడా ఇలానే ముందుకు వెళ్లి బాధితులకు న్యాయం చేస్తూ నేరస్తులకు శిక్షలు

# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం చమర్తిని కలిసిన 8,9వ వార్డు ప్రజలు

**పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చిన ప్రజలు**

రాజంపేట ఏప్రిల్ 23 మనం న్యూస్: రాజంపేట టీడీపీ పార్లమెంట్ కార్యాలయం,లిరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ద్వారా రాజంపేటలోని ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు తెలియజేశారు గురువారం రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు రాజంపేట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు ఆధ్వర్యంలో ఎనిమిదో వార్డుకు సంబంధించిన పీరు 9వ వార్డుకు సంబంధించిన అంజిబాబు ఆచారికి సంబంధించిన మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై పలు సమస్యలను ఆయన ముందు ఉంచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కావలసిన సమస్యల పరిష్కారానికి అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యలు పరిష్కారం చూపుతామని అలాగే ప్రజలకు కావాల్సిన రేషన్ కార్డులు విద్యుత్ రోడ్లు త్రాగు నీరు భద్రత విషయం లో ప్రత్యేక శ్రద్ధ చూపుతామని ఆయన తెలియజేశారు ఇల్లు లేని పేద ప్రజలకు ఇంటి పట్టాతోపాటు ఇల్లు కట్టించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలియజేశారుఈ కార్యక్రమంలో 8,9వార్డుకు సంబంధించిన ప్రజలు మహిళలు మరియు తెలుగు తమ్ముళ్లు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది

# హజ్ యాత్రికులకు మౌలిక వసతులు కల్పించండి

**కర్ణాటక రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ జనాబ్ జిల్ఫికర్ అహ్మద్ ఖాన్ ., కర్ణాటక హజ్ కమిటీ సభ్యులు %మీజ% జబ్బార్, ముజాహిద్ లతో రాయలసీమ మత పెద్దలు మరియు హజ్ కమిటీ రాష్ట్ర సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్ సమావేశం**



మదనపల్లి, ఏప్రిల్ 24, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రాయలసీమ నుండి హజ్ కు వెళ్లే యాత్రికులకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరు ఎయిర్పోర్ట్ లో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ కర్ణాటక రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ జనాబ్ జిల్ఫి కర్ అహ్మద్ ఖాన్ ను కోరారు.

కర్ణాటక రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ జనాబ్ జిల్ఫికర్ అహ్మద్ ఖాన్ ., కర్ణాటక హజ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ జబ్బార్, ముజాహిద్ లతో రాయలసీమ మత పెద్దలు మరియు హజ్ కమిటీ రాష్ట్ర సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ

త్వరలో పవిత్ర హజ్ యాత్రకు ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లే 1630 మంది హజ్ యాత్రికలకు కర్ణాటక ఎయిర్పోర్ట్ నుండి వెళ్ళే హజ్ యాత్రికలకు మౌలిక సదుపాయాలు. ఇతర సౌకర్యాలు ఏ ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. రాయలసీమ జిల్లాల నుండి వచ్చే హజ్ యాత్రికులు కర్ణాటక మీదుగా వెళ్లే ప్రతి యాత్రికులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామని మాకు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసరం కర్ణాటక మత పెద్దలను కలవడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు యువ నాయకుడు సోహెల్ బాషా ., సద్దాం హుస్సేన్

, సర్కాజీ ఏజాజ్‌అహ్మద్ హాజీ అప్సర భాష., మరియు అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి.

**నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య**



తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించాలని, వాటి వివరాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతి రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని అన్నారు. బి.ఎల్. ఓ.లు ఇంటింటి సర్వే చేసి నివాసాలు మారిన వివరాలు సేకరించి ఫారం-8 అప్లై చేశామని, ఇంకా ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ప్రతినిధులను కోరారు. అందరూ కలసికట్టుగా పనిచేసి పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి దారుణం.

**డిప్యూటీ మేయర్లు ముద్ర, ఆర్.సి.**




జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణలు అన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందినా వారికి నగరపాలక సంస్థ కార్యాలయం ముందు గురువారం కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు అమాయకులపై దాడులు చేయడం దారుణమని అన్నారు. వసుధైక కుటుంబంగా జీవిస్తున్న భారతీయులపై మతం పేరుతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. సుమారు 28 మందిని కాల్చి చంపడం ఎంతో బాధను కలిగించింది అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవదేవుడిని ప్రార్థిస్తూ వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, నరసింహ ఆచారి, నరేంద్ర, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, మేనేజర్ హాసీమ్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

## కాశ్మీర్ లో "ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్య"...

**"ఉగ్రవాదం ముసుగులో మానవ మృగాలు"...**

**టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్**



శ్రీకాళహస్తి ఏప్రిల్ 24, మనం న్యూస్, కాశ్మీర్ లోయ ప్రకృతి అందాలకు నిలయం నిన్న మంగళవారం ఉగ్రవాదుల ఉన్మాద చర్యతో హృదయ విదారకంగా రక్తపు మడుగులలో అభాగ్యుల మరణాలతో ఆప్తుల అరణ్య రోదనలతో యావత్ భారతావని హృదయాలను కలిచి వేసిందని టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో మంగళవారం అభం శుభం ఎరుగని అమాయక పర్యాటకులపై హఠాత్తుగా ఉగ్రవాదులు దాడికి పాల్పడి విచక్షణారహితంగా కాల్పులు జరిపి పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం 24 గంటలలో తగిన గుణపాఠం నేర్పబోతుందన్నారు! సైనిక దుస్తులలో వచ్చిన ముష్కరులు మతం అడిగి మరీ మారణకాండకు దిగడం,భార్య కళ్ళ ముందే భర్తను కాల్చి చంపడం,హనీమూన్ వచ్చిన జంటలో భర్తను చంపడం,కుమార్తె చూస్తుండగా తండ్రిని చంపడం "పిరికిపందల చర్య" అన్నారు!పహల్‌గామ్ ఉగ్రదాడిలో ఇద్దరు తెలుగువాసులు మృతి చెందడం,అందులో కావలికి చెందిన మధుసూదన్‌బెంగళూరులో స్థిరపడ్డారని, మధుసూదన్ కుటుంబం ఫ్యామిలీతో కలిసి కశ్మీర్ పర్యటనకు వెళ్లారని అలాగేవిశాఖకు చెందిన చంద్రమౌళి చంపవద్దని వేడుకుంటూ ప్రాణ రక్షణ కోసం పారిపోతున్నా వెంటాడి కాల్చి చంపడం హృదయవిదారకమని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు!కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ లో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను వదిలే ప్రసక్తే లేదని ఉగ్రవాదాన్ని "ఉక్కు పాదంతో అణిచివేసే" దిశగా కఠినమైన నిర్ణయం తీసుకొని ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా శిక్షిస్తుందని యావత్ భారతావని ఎదురుచూస్తుందన్నారు కాశ్మీర్ లో ఉగ్రవాదుల చేతిలో అకాల మరణం చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని,క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని విజయ్ కుమార్ భగవంతుని ప్రార్థించారు

## కార్పొరేషన్ రుణాలు సంక్షేమ పథకాలు టిడిపి నాయకులకే కేటాయించడంపై న్యాయ పోరాటం చేస్తాం



బుచ్చినాయుడు కండ్రిగ: ఏప్రిల్:- 24 మనం: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది కార్పొరేషన్ రుణాలు సంక్షేమ పథకాలు నాయకులు కేటాయించాలంటూ అధికారులపై దేశం నాయకుల బెదిరింపులకు పాల్పడం అన్యాయమని దీనిపై న్యాయ పోరాటం చేస్తామని ఎంపీడీవో త్రివిక్రమ రావు కి ఎంపీపీ ఎం సుబ్బలక్ష్మి, సర్పంచ్ సంఘం అధ్యక్షులు, నీర్ప కోట సర్పంచ్ ఆరణి విద్యా నాథ్ రెడ్డి పలువురు నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న కార్పొరేషన్ రుణాలు సంక్షేమ పథకాలు పార్టీలు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది పొందే వారన్నారు. కానీ నేడు మండలంలోని తెలుగుదేశం నాయకులు తీరు తేడాగా ఉందన్నారు తెలుగుదేశం నాయకులకి కార్యకర్తలకి కార్పొరేషన్ రుణాలు, ప్రభుత్వం అందించే పథకాలు తెలుగుదేశం నాయకులకు మాత్రమే కేటాయించాలని అధికారులను ఆదేశించడం అన్యాయం అన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల పశువుల పెంపకం షెడ్లు నిర్మాణం కింద నిధులు మంజూరు చేయడం జరిగింది.

**జడ్పిటిసి కి కేటాయించిన రూమును ఖాళీ చేయించాలని అనడం ఎవరికీ హక్కు లేదు**

బుచ్చినాయుడు కండ్రిగ జడ్పిటిసి సభ్యులు ఆరణి ప్రతిమారెడ్డి పదవీకాలం ఇంకా ఉందని, ఆ రోజుల్లో మండల ఎంపీపీ, ఎంపీటీసీల సభ్యుల అనుమతితో జడ్పిటిసి రూము ను కేటాయించడం జరిగిందని ఇప్పుడు తెలుగుదేశం నాయకులు ఉద్దేశపూర్వకంగా జడ్పి టిసి రూమును ఖాళీ చేయాలని ఎంపీడీవో కు ఆదేశించడం ఏమి హక్కు ఉందని. జడ్పిటిసి ప్రతిమారెడ్డి తమ్ముడు ఆరణి విద్యనాథరెడ్డి , ఎంపీపీ ఎం సుబ్బలక్ష్మి పలువురు నాయకులు పేర్కొన్నారు.. గతంలో మహిళా కోటాలో జడ్పిటిసి గా ఎన్నుకోబడిన వారి స్థానంలో వారి భర్తలు పదవులు అనుభవించారు. గతంలోనూ ఇప్పటికీ మహిళ స్థానాల్లో ఎంపీటీసీలు, సర్పంచులు గెలుపొందిన వారు నేటికీ అన్ని సమావేశాల్లో వారి భర్తలు అనుచరులు మాత్రమే పాల్గొంటున్నారు.. నేడు తెలుగుదేశం నాయకులు ఉద్దేశపూర్వకంగా జెడ్పిటిసి రూమును ఖాళీ చేయాలంటూ అధికారులకు సూచించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె ఎం రాజా, కాటూరు ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్ రవి, భాస్కరయ్య , శంకరయ్య, భాస్కర్ రెడ్డి, బాలాజీ, గిరి రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## కాలేజీ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.15,000 ల దాతలచే ఆర్థిక సాయం




బుచ్చినాయుడు కండ్రిగ ఏప్రిల్ 24 మనం: ఇంటర్మీడియట్ ఫలితాలలో 981 మార్కులతో ప్రథమ ర్యాంకు సాధించిన కీర్తికి పదివేల రూపాయలు ఉన్నత విద్యకు ప్రోత్సహించేందుకు తమ వంతు సహాయంగా చిన్న పాలవేడు వాస్తవ్యులు విశ్రాంత %వ్రా ్రా%. రమేష్ నాయుడు , సముద్రాల శేఖర్ నాయుడు నగదు బహుమతి అందించగా ,,977 మార్కులతో ద్వితీయ ర్యాంకు సాధించిన సుష్మాకు 5000 రూపాయలనగదు బహుమతిని సముద్రాల రవి నాయుడు నగదు బహుమతి మండల విద్యాధికారి శ్రీ ముని సుబ్రహ్మణ్యం సమక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు మహా పురుషులవుతారు. ప్రతి విద్యార్థి ఒక ఆశయంతో పట్టుదలతో విద్యాభ్యాసన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు మట్టిలో మాణిక్యములాగా ఎందరో మేధావులు గొప్ప స్థాయికి చేరుకున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వై.పెద్ద మునయ్య నాయుడు, విశ్రాంతి ఎస్పీ పి రమేష్ నాయుడు, సముద్రాల శేఖర్ నాయుడు, సముద్రాల రవి నాయుడు, టీచర్లు సురేంద్ర రామచంద్రయ్య, %వాఎ=% పూజిత కాలేజీ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ సురేష్ నాయుడు పాల్గొన్నారు.

## విద్యతో తమ కలలను సాకారం చేసుకోండి

**ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సన్మానించిన విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి...**




చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 24మనం న్యూస్:విద్యతో తమ కలలను సాకారం చేసుకోవాలని వైయస్సార్సి పి విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.చంద్రగిరి నియోజకవర్గం యర్రావారిపాలెం మండలం ఎల్లమంద పంచాయతీలో జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. చంద్రగిరి నియోజకవర్గం వై యస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి ఉత్తమ మార్కులు సాధించిన వారిని ప్రోత్సహించి, ప్రోత్సాహకాలును అందిస్తూ సన్మానం చేశారు. ఈ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పల్లవుల ప్రణవి 561/600 ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో బొగ్గుల లావణ్య 506/600 గుండ్లూరి పూర్ణ చంద్ర 506/600 మార్కులు సాధించారు.వీరిని చంద్రగిరి నియోజకవర్గం వైయస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి సన్మానించి ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించడం గొప్పవిషయం అని, ఇలాంటి మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్నందుకు ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదములు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎర్రావారిపాలెం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ విభాగం అధ్యక్షులు వీర నాగేంద్ర,నాగులేష్,పరంధమయ్య,చెంద్రశేఖర్ రెడ్డి,మాలేశ్వరనాయుడు శీనువాసులు,నాగార్జున,వెంకటరమణ,రాజు తదితరులు పాల్గొన్నారు

## దేశాభివృద్ధికి పల్లెసిమలే పట్టుకొమ్మలు

**ఎంపీడీవో గిడ్డయ్య**

**గ్రామాలలో మౌలికాభివృద్ధిని సాధిద్దాం: డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి**



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 24 మనం న్యూస్: దేశాభివృద్ధికి పల్లె సీమలే పట్టుకొమ్మలని చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో గిడ్డయ్య అన్నారు. గురువారం ఎంపీడీవో గిడ్డయ్య ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు మౌలికంగా అభివృద్ధిని సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేద్దామని పేర్కొన్నారు. క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మారుమూల గ్రామాలు కూడా సిమెంట్ రోడ్లు, తాగునీటి వసతులు, విద్యుదీకరణ వంటి అభివృద్ధి పనులతో గ్రామీణ ప్రాంతాలు మౌలిక అభివృద్ధిని సాధిస్తున్నట్లుగా తెలిపారు. సింగల్ విండో మాజీ చైర్మన్ ముత్తం ప్రభాకర్ మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి అహర్నిశలుగా కృషి చేద్దామని ఆయన కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## గోపికృష్ణ భౌతిక కాయానికి నివాళులు



శ్రీకాళహస్తి ఏప్రిల్ 24 మనం న్యూస్, పట్టణంలోని కొండమీట్ట వైసిపి మాజీ కౌన్సిలర్ బొద్దులూరు ధర్మయ్య తమ్ముడు గోపికృష్ణ అనారోగ్యంతో గురువారం మరణించినారు. పార్థివ దేహానికి పూలమాలవేసి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ మురళి యాదవ్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్,కంట ఉదయ్ కుమార్, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, పగడాల రాజు,పటాన్ ఫరీద్, గోర,షఫీ, విజయ్ కుమార్ రెడ్డి, తీగల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## చౌడేపల్లి మండల వైకాపా అధ్యక్షుడిగా పెద్ద కొండా మరి నాగభూషణ్ రెడ్డి.



చౌడేపల్లి ఏప్రిల్ 24 మనం న్యూస్: చౌడేపల్లి మండల వైకాపా అధ్యక్షుడుగా మండలంలోని పెద్ద కొండా మరి కి చెందిన నాగభూషణ రెడ్డి నియమితులయ్యారు ఈ మేరకు గురువారం పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నుంచి ఆదేశాలు అందాయి నాగభూషణ్ రెడ్డి ఆది నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు ఈ మేరకు అధిష్టానం ఆయన సేవలను గుర్తించి మండల పార్టీ పదవి వరించింది తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో తిరుమూరు, దుగరాజపట్నం గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**మహిళలకు మామోగ్రామ్, పాప్ స్మియర్ పరీక్షలు**



తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం నిడిగుర్తి పిహెచ్ సిలోని తిరుమూరు, దుగరాజపట్నం గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

**పింక్ బస్సుల క్యాంపులు**

చిట్టమూరు పిహెచ్ సిలో...- ఏప్రిల్ 25న అరవపాళెం, ఆరూరు. ఏప్రిల్ 28న యాకసిరి.

మల్లాం పిహెచ్ సిలో... ఏప్రిల్ 28న బి.కొత్తపాళెం. ఏప్రిల్ 29న కోగిలి, మల్లాం-2.

ఈ కార్యక్రమాల్లో నిడిగుర్తి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శశికుమార్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ పద్మావతి, సర్పంచ్ శ్రావణ, పంచాయతీ కార్యదర్శులు టి.సురేష్, సిహెచ్.సురేష్, స్థానిక నాయకులు కె.దయాకర్, కృష్ణారెడ్డి, కెసి.రమణయ్య, కృష్ణమూర్తి, శ్రీధర్, ఏఎన్ఎంలు సుప్రజ, హైమావతి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పుట్టపర్తి సాయిబాబా ఆరాధన ఉత్సవాలు



బి.కొత్తకోట ఏప్రిల్ 24 మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా,బి కొత్తకోటలోని పుట్టపర్తి సాయిబాబా మందిరంలో స్వామివారి వర్ధంతిని పురస్కరించుకుని ఆరాధన ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పుట్టపర్తి సాయిబాబా 14వ వర్ధంతి సందర్భంగా స్థానిక పుట్టపర్తి సాయిబాబా మందిరంలో ఆరాధన ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు.పుట్టపర్తి సాయిబాబా దైవ సమానులని ఆయనను ఆరాధిస్తూ ఎంతో పుణ్యం లభిస్తుంది అన్నారు.ఈ సందర్భంగా పుట్టపర్తి సాయిబాబా సేవా సమితి గౌరవ అధ్యక్షుడుడాక్టర్ వాకా వెంకటరమణారెడ్డి,అధ్యక్షుడు షాజహాన్ ఖాన్ల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు,అన్నదానం,వస్త్ర దానం కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు డి.ఆదినారాయణ,ఎం.సుబ్బారెడ్డి,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మిట్టపల్లి మహాభారతంలో అంగరంగ వైభవంగా ద్రౌపతి కళ్యాణోత్సవం..



బంగారుపాళ్యం ఏప్రిల్ 24. మనం న్యూస్.మండలం సంక్రాంతి పల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామం నందు శ్రీ శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల వారి దేవాలయం లో గత ఐదు రోజులుగా అంగరంగ వైభవంగా మహాభారతం జరుగుతున్నది. ఇందులో భాగంగా గుండ్ల కట్టమంచి,నల్ల సిద్దనపల్లి, మహాసముద్రం, కొత్త గొల్లపల్లి, కుమ్మరపల్లి, మోర్ధానపల్లి గ్రామాల వారు కలసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుచున్నారు. ఈ మహాభారతానికి హరికథ గాన కోకిల, నాట్య మయూరి నవరసాభినయ హరికథ కురాలు అయినా గీతాంజలి ప్రతిరోజు రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హరికథ భక్తులకు ఇంపుగా చెప్పబడుచున్నది. ఇదే కార్యక్రమంలో భాగంగా ద్రౌపతి కళ్యాణోత్సవం గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై, టి జయంతి మోహన్, టి. ఉష భూపతి వారి చేతుల మీదుగా కళ్యాణోత్సవం జరుపబడింది. చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ద్రౌపతి కళ్యాణాన్ని తిలకించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు సుమారు 500 మందికి పెట్టడం జరిగింది.

కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జి. దేవానంద రెడ్డి, రామయ్య టిడిపి యువ నాయకుడు హరి, సంక్రాంతి పల్లి సర్పంచ్ రమేష్,సురేంద్ర నాయుడు, పెరుమాళ్, టి. మోహన్,భాస్కర్,చంద్రశేఖర్ రెడ్డి,కన్నయ్య యాదవ్,నాగరాజు మందడి, గ్రామస్తులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తీరుమారని ఆధార్ కేంద్రం నిర్వహకుల తీరు

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి**






బి.కొత్తకోట ఏప్రిల్ 24 మనం న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని ఐదవ సచివాలయంలో ఆధార్ సెంటరులో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్ పనితీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సామాన్య ప్రజలు ఆధార్ కార్డులో మార్పులు,చేర్పుల కొరకు రోజులు తరబడి వేచి చూస్తున్నారు.వారి గడువు వచ్చే సమయానికి ఆధార్ సెంటర్ ఎత్తివేశామని,ఆధార్ సెంటర్ లేదని చెప్పి రద్దయిందని ప్రజలకు నమ్మబలికించి మరల ఆధార్ సెంటర్ నిర్వహించకుండా అన్ని పరికరాలు సర్దేసి మూలన పెట్టేశారు.మరల చిన్నపిల్లలకు ఆధార్ తీయవలసిందిగా కలెక్టర్ ఆదేశించడంతో పొడిగించిన నాలుగు రోజులు మాత్రమే ఆధార్ సెంటరులో ఆధార్ తీయడం జరిగింది.మరల ఆధార్ సెంటరుని ఎత్తిపెట్టడం జరిగింది.ఏదో ఒక కారణం చెబుతూ ఆధార్ సెంటర్ నడపకుండా అధికారి దోబూచులాడుతోంది.బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని నాలుగో సచివాలయంలో ఆధార్ సెంటర్ నిర్వహించాలిన పట్టణ ప్రజలకు అనుకూలంగా ఉన్న చోటు నుంచి ఊరికి చివరిలోని 5వ సచివాలయంలో ఆధార్ సెంటర్ నిర్వహిస్తే పట్టణ ప్రజలకు చాలా దూరంగా ఉంటుంది.అదేవిధంగా నెట్వర్క్ సమస్యలు తలెత్తుతూనే ఉంటాయి,ఈ కారణం చెప్పి ఆధార్ సెంటర్ నిర్వహించకుండా విధులు నిర్వహిస్తున్న శ్రీలలిత బీ.కొత్తకోట నగర పంచాయతీ ప్రజలు ఆధార్ సర్ నేమ్ చేంజ్ కొరకు 11 కిలోమీటర్లు దూరంలో ఉన్న పిటిఎంకి వెళ్లవలసి వస్తుందని అక్కడ ఏ ఒక్క సర్టిఫికెట్ అయినా ఒరిజినల్ కాకుండా జిరాక్స్ తీసుకువెళ్తే అధికారులు ఒరిజినల్ తీసుకురమ్మని చెబుతున్నారు.మరల ఒరిజినల్ సర్టిఫికెట్ కొరకు బి.కొత్తకోటకు రావడం మరలా వెళ్లడం ఇలా చాలా ఇబ్బందులు పడుతున్నామని పలువురు ప్రజలు తెలిపారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బి.కొత్తకోట పట్టణంలో 40,000 జనాభా ఉన్న ప్రజల కొరకు అధికారులు ఆలోచించి పట్టణంలో అనుకూలంగా ఉన్న నాలుగో సచివాలయంలో ఆధార్ సెంటర్ నిర్వహించే విధంగా తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.ఈ విషయమై సచివాలయ సిబ్బందిని అడుగగా సిబ్బంది కొరత కారణంగా ఆధార్ అప్డేట్ చేయలేకపోతున్నామన్నారు.దీనిపై నగర పంచాయతీ అకౌంట్స్ ఆఫీసర్ రమాదేవిని వివరణ కోరగా ఆధార్ సెంటర్ ప్రభుత్వ నిబంధనలను మేరకు ప్రతిరోజు నిర్వహించాలని,నిర్వాహకులు ఏదో ఒక సాకు చెప్పి పనులు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక మీదట ప్రతిరోజు ఆధార్ సెంటర్ నిర్వహణ ఉంటుందని నోటీస్ బోర్డు నందు తెలియబరచాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు.వారు ఇలాగే వ్యవహరిస్తే సెంటరును మరొకరికి కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడులులో మృతి చెందిన వారికి కొవ్వొత్తులతో కన్నీటి నిరసన.




పీలేరు ఏప్రిల్ 24 మనం న్యూస్: జమ్మూ కాశ్మీర్ లోనే పహల్గాం వద్ద పర్యాటకులపై దాడికి నిరసనగా గురువారం సాయంత్రం జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పీలేరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్ వద్ద కొవ్వొత్తులతో కన్నీటి నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పీలేరు నియోజకవర్గ బాధ్యులు బెజవాడ దినేష్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కలప రవి పీలేరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్ వద్ద కొవ్వొత్తులతో కన్నీటి నిరసన నిర్వహించారు. అనంతరం బెజవాడ దినేష్ మీడియాతో మాట్లాడుతూ భారతదేశ ఉమ్మడి కూటమి ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రశాంతంగా ఉన్న భారతదేశం ఇప్పుడు పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్ పర్యాటకుల పైన దాడి చేయడం హేయమైన చర్యని దీన్ని అందరూ కూకట్వేళ్ల తో పెకలించాలని పాకిస్తాన్ ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్న తీసుకొచ్చి వాళ్లను కఠినంగా శిక్షించాలని అన్నారు.కలప రవి మాట్లాడుతూ పర్యాటకుల పైన ఉగ్రవాదులు దాడి తీవ్రంగా జనసేన పార్టీ ఖండిస్తున్నాము భారతీయులందరూ ఐక్యమత్యం ఉండి ఇలాంటి దాడులను ఎదుర్కోవాలని దాడిలో మృతి చెందిన వారికి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు. మోహన కృష్ణ మాట్లాడుతూ కాశ్మీర్లో పర్యాటకుల పైన ఉగ్రవాదుల దాడి మతపరమైన దాడిగా భావిస్తున్నామని ఇలాంటి దాడులు భారతీయులందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఉగ్రవాదులు హిందువులా ముస్లింలా అని తెలుసుకొని హిందువులని మాత్రమే చంపడం క్షమించరానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు మోహన్, ధన శేఖర్ గజేంద్ర, రాజేష్, గౌస్ బాషా, చిరు, మురళికృష్ణ ధనంజయ, చందు కామిశెట్టి సుధాకర్ గుండ్లూరు ఇరగన్న రాము ఆర్ట్స్ తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి**

# మౌలాలి కుమార్తె పెళ్లికి హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

**వధూవరులకు ఆశీర్వాదం.... కార్యకర్తలకు పరామర్శ**





చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 24 మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి మౌలాలి కుమార్తె పెళ్లికి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ముస్లిం మైనారిటీ సోదరులు తన పట్ల చూపిన ఆధారాభిమానాలు నేను ఎప్పటికి మరచిపోలేనన్నారు.మీ అందరి వాడుగా అందుబాటులోఎల్లప్పుడూ ఉంటానన్నారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని జంగా వాండ్లపల్లి పంచాయతీలో ప్రతాప్ రెడ్డితో పాటు పలువురు కార్యకర్తలతో సమాలోచన చేశారు. తనకు వెన్నంటి ఉన్న కార్యకర్తలకు తాన్నెప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# చిన్నతనం నుంచే విద్యతో పాటు విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోండి

**ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్.**

**చిన్నారులు నైతిక విలువలను పెంపొందించుకోండి**

**చిన్నారులకు నీతి కథలు, బొమ్మల పుస్తకాలు పంపిణీ**





రామచంద్రాపురం: గ్రామీణ ప్రాంతాలలోని చిన్నారులు చిన్నతనం నుంచే విద్యతో పాటు విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటూ నైతిక విలువలను పెంపొందించుకోవాలని ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గంగిరెడ్డిపల్లి పంచాయతీ పద్మావళిపురం గ్రామంలోని చిన్నారులకు నైతిక విలువలు పెంపొందించుకునేలా ఉండే నీతి కథలు, బొమ్మల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు ప్రాథమిక విద్య స్థాయి నుంచే పుస్తక పఠనం, చక్కగా అక్షరాలు రాసే విధానాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను సత్ప్రవర్తనలో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. చిన్నతనం నుండి విద్యార్థులను టీవీలు సెల్ ఫోన్ జోలికి వెళ్ళనీయకుండా.... దురలవాట్లకు దూరంగా ఉండేటట్లు తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలని కోరారు. గ్రామంలోని 30 మంది చిన్నారులకు నీతి కథలు కలిగిన పుస్తకాలు, బొమ్మల పుస్తకాలను, తన సొంత నిధులతో కొనుగోలు చేసి అందజేశారు. గ్రామాలలో ప్రశాంత జీవనాన్ని గడిపేందుకు ప్రజలు సోదర భావాలను పెంపొందించుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ ధరించి వాహనాలను నడిపితే ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ త్యాగరాజు, బి రమేష్ రెడ్డి, వెంకటేష్, మహేష్, రమేష్ రాయల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ముస్లిం ముష్కరులారా ఖబడ్దార్..!

**పాక్ ఉగ్రవాద చర్యలకు మూల్యం తప్పదు**

**హిందూ బంధువుల ఐక్యత ఆవశ్యం**

**ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు ఘన నివాళి**



తిరుపతి,ఏప్రిల్ 24: కాశ్మీర్ లో జరిగిన పాక్ ఉగ్రవాద ముస్లిం ముష్కరుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ఘన నివాళి అర్పించింది. ముస్లిం ఉగ్రవాద కిరాతకులు అతి దారుణంగా హిందూ బంధువులను ఏరి కోరి చంపడం అతి దారుణమని, ఇందుకు పాక్ మూల్యం చెల్లించక తప్పదని ఆర్ హెచ్ వి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుకుమార్ రాజు, మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల,జిల్లా అధ్యక్షులు సుందర కుమార్ రాజు, ఉపాధ్యక్షులు సిరిగిరి శంకర్ రాజు, హేమంత్ రాజు, మాధవ రాజు తదితరులు హెచ్చరించారు. రుద్రరాజు సంపూర్ణమ్మ గార్డెన్స్ లోని ఆర్ హెచ్ వి ఎస్ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పాక్ ముష్కరుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన హిందూ బంధువులకు అశ్రు నివాళులు అర్పించారు. ప్రస్తుతం హిందువుల ఐక్యత ఆవశ్యకతను, అవసరాన్ని వివరిస్తూ ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించారు. పహల్ గాం లో జరిగిన పాకు ఉగ్రవాద చర్య అతి కిరాతకమైనదని, మానవ మాత్రులు క్షమించరాదని, పర్యాటకుల గుర్తింపు కార్డులు చూసి హిందువులని నిర్ధారించుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్న ముస్లిం ముష్కరులకు తగిన గుణపాఠం తప్పదని ఆర్ హెచ్ వి ఎస్ ప్రతినిధులు ఉద్ఘాటించారు. భారతదేశంలో మోడీ, యోగి ద్వయంతో పాక్ తోక ముడువక తప్పదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు భారతదేశంలో పునరావృతం కాకూడదని భగవంతుని ప్రార్థిస్తూ మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ప్రతినిధులు మాధవ రాజు, హేమంత్ రాజు, వెంకటేశ్వర్లు రాజు, లోక్ సింగ్ షణ్ముగం, సాల్వ వెంకట మునిరాజు,భరత్,భాస్కర్ రాజు, ఎల్ఐసి శ్రీనివాసులు, చిన్నప్ప రాజు, నీరజ, పద్మజ, సాయి, భార్గవి, మనోహర్ యాదవ్,గురు ప్రసాద్, వాణి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి కార్యకర్తలను పరామర్శించిన పూతలపట్టు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్.

బంగారుపాళ్యం ఏప్రిల్ 24. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం కాటప్ప గారి పల్లి పంచాయతీ ఎగువ ఎద్దుల వారి పల్లె హెచ్ డబ్ల్యు కు చెందిన వైయస్సార్సీపి కార్యకర్తలు శ్రావణ్ కుమార్ అతని భార్య స్వాతిని, అదే గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు పి. గోవిందస్వామి, ఇతని భార్య నాగరాజమ్మ ఇతని కుమారుడు రంజిత్ కుమార్ లు గురువారం ఉదయం 9 గంటల 45 నిమిషములకు శ్రావణ్ కుమార్ కుటుంబం పై రాళ్లతో దాడి చేసి వారిని గాయపరచడం జరిగింది. ఈ ఘటనలో శ్రావణ్ కుమార్ కు తలకు బలమైన గాయం తగిలి బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఐదు కుట్లు వేయడం జరిగింది. తదుపరి చికిత్స నిమిత్తం అతనిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ ఘటనలో అతని భార్య స్వాతికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల కాలంలో వీరిపై, వేరే వైఎస్ఆర్సిపి కుటుంబాలపై గతంలో కూడా ఇలాంటి దాడులకు పాల్పడి వీరిపై కేసులు ఉన్నట్లు తెలిపారు. వీరిని పరామర్శించడానికి బంగారు ప్రభుత్వ ఆసుపత్రికి వైయస్సార్సీపి పార్టీ పూతలపట్టు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,మండల యువత అధ్యక్షుడు గజేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మండల బిసి నాయకులు పి.కరుణాకర్, బి.సుధాకర్, విద్యార్థి విభాగ అధ్యక్షులు శైలేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు
# రాజకీయాల కతీతంగా మండలాభివృద్ధికి కృషి చేయాలి

**ఉపాధి హామీ పథకాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించాలి**

**ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 24 మనం న్యూస్: అధికారులు ప్రజా ప్రతినిధులు రాజకీయాల కతీతంగా సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు లక్కిరెడ్డిపల్లె మండలం సర్వసభ్య సమావేశం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎంతో వెనుకబడి ఉన్న లగ్గిరెడ్డిపల్లె మండలం నేడు అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు

మండలంలో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో ఎంతోమంది పేదలకు ఉపాధి లభిస్తోందని ఇలాంటి పథకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎంపీడీవోలు ఫీల్డ్ అసిస్టెంట్లు బాగా పనిచేసి పథకాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించాలన్నారు

ఉపాధి పథకంలో పనిచేసే వారు అవకతవకలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

మండలంలో ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు మంజూరు చేసి పనులు కల్పించాలన్నారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు 4 వేల కోట్ల రూపాయలతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు ప్రస్తుతం గ్రామాలలో మరింత అభివృద్ధి జరగాలంటే ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలన్నారుమండలంలో పనిచేస్తున్న అధికారులకు ఎటువంటి సమస్యలు ఉన్నతమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు అని మంత్రి తెలిపారు.

# ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి దార్ల రాజశేఖర్

**షిరిడి సాయి జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపల్ రత్నం సార్ చేతులు మీదుగా విడుదల చేయడం జరిగింది**



రైల్వే కోడూరు ఏప్రిల్ 23 మనం న్యూస్: రైల్వే కోడూరు దార్ల రాజశేఖర్ మాట్లాడుతూ యువతను అన్ని రకాలుగా మోసం చేస్తున్న పాలకులపై ఉద్యమించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని వారు తెలిపారు

నరేంద్రమోదీ అధికారంలోకి వస్తే ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని బీజేపీ ఎన్నికల ముసాయిదాలో ప్రకటించారు కానీ మోదీ మూడో సారి అధికారంలోకి వచ్చినా ఇప్పటికి ఆ హామీ అమలు కాలేదని తాను చెప్పిన ఏటా 2 కోట్ల ప్రకారం ఇప్పటికి 12సంవత్సరాల కాలంలో 24కోట్ల ఉద్యోగాలు భర్తీ కావాలని మోదీ మాటలన్నీ నీటి మూటలేనని వారు ఎద్దేవా చేశారు ఈ నేపథ్యంలో మోడీ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని బలవంతంగా దేశంలో మత ఉన్మాదం అనే కాషాయ విష బీజాలను విద్యార్థులు యువత మెదలల్లో చొప్పించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు.దేశంలో ఎన్నికల సంస్కరణలు జరగాలని సామాజిక న్యాయం కొరకు ఉద్యమించాలని భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి, అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు

అందరికీ ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతూనే గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాల్లో పనిచేసినటువంటి అనేకమంది నిరుద్యోగులు నిరుద్యోగుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల నుండి పీకేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా 15,500 మంది గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం షాపులలో వివిధ స్థాయిల్లో పనిచేశారని నేడుకోటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారిని రోడ్డున పడేసిందని ఉగాది సందర్భంగా తీపి కబురు చెబుతున్న వాలంటీర్లకు పదివేల రూపాయలు గోరు వేతనం ఇస్తాం ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి గారు నేడు 260000 మంది వాలంటీర్లను రోడ్డు మీద పడేశారని నిరుద్యోగ భృతి ఎంతవరకు ప్రకటించకపోగా నిరుద్యోగ భృతికి అనేక అంశలు పెడతామని లీఖులు చేస్తూ నిరుద్యోగులను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజ్వన్ గా ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో ఉన్నటువంటి నిరుద్యోగులకు అమరావతి రాజధాని ప్రాంతంలో ఇచ్చేటటువంటి ఉద్యోగాల్లో అవకాశం కల్పిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధ్యాయులు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అందరికీ నైపుణ్యం కలిగినటువంటి విద్యా మెరుగైన వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఏఐవైఎఫ్ పోరాడుతుందని తెలిపారు 2025 మే 15-18 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి లో నాలుగు రోజుల పాటు జరగనున్నాయని ఈ మహాసభలకు వివిధ దేశాలు వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఈ మహాసభల్లో ఆయా రాష్ట్రాలలో యువజన రంగం పట్ల పాలకులు అనుసరిస్తున్న విధానాలపై నిర్దిష్టమైన చర్చలు ఉంటాయని అనంతరం తీర్మానాల ద్వారా భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తామన్నారు

ఈ కార్యక్రమంలో%ూశ్ఖీ% రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి శెట్టిపల్లి పెంచలయ్య మండల నాయకులు రవి కిషోర్ గోపి రమణ చరణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు బజార్‌ను
# ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, ఏప్రిల్ 24 మనం న్యూస్: రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ సమీపంలో ఉన్న రైతు బజార్ ను ఆకస్మిక దళితులు చేశారు సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ రైతు బజార్లో కూరగాయలు తదితర వస్తువులు విక్రయించుకునే విక్రయ దారులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు విక్రయదారులకు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి తెలిపారు

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం..




ఎస్ఆర్ పురం ఏప్రిల్ 24 (మనం న్యూస్ )..మండలంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని మండల అధ్యక్షులు మరియు ఎంపీటీసీ మెంబర్లు వారి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ద్వారా భారత దేశంలో ప్రతిష్టాత్మక పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగబద్ధ హోదా కల్పించబడిందని తెలియజేయడం జరిగింది,రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు అధికారాలు బాధ్యతలు నిధులు విధులు పై స్పష్టత గురించి తెలియజేయడం జరిగింది, పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క పాత్ర గురించి గ్రామాలు అభివృద్ధి చెందడంతోనే దేశాభివృద్ధి చెందుతుందనీ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. తదుపరి 23 గ్రామపంచాయతీలలో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు గ్రామ సభలు నిర్వహించడం అయినది, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెంబర్లు సర్పంచులు, ఎంపీడీవో జె మోహన మురళి, విస్తరణాధికారి కోదండరామిరెడ్డి, ఏపీఎం రోజా, ఏపీవో లలిత, కుమార్, , కార్యాలయ సిబ్బంది మొదలైన వారు పాల్గొన్నారు...

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



బంగారుపాళ్యం. ఏప్రిల్ 24,( మనం న్యూస్.) ఎందరో మహానుభావులు ఆలోచన గాంధీజీ కన్న కలల గ్రామ స్వరాజ్యం అమల్లోకి వచ్చిన గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం జాతీయ పంచాయతీరాజ్ నోత్సవం ఈవోపీఆర్డి సిబ్బంది విజయ్ కుమార్. వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో అత్యంత ఘనంగా జాతీయప పంచాయతీ రాజ్ దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అలాంటి గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వ సిబ్బంది మరియు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి తమ వంతు అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మే 11న మాలల ఆత్మీయ గౌరవ సభ ను జయప్రదం చేయండి



తిరుపతి ప్రెస్ క్లబ్ ఏప్రిల్ 24 మనం న్యూస్ : మే 11న మాలల ఆత్మీయ గౌరవ సభను జయప్రదం చేయాలని ఆహ్వాన కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు . స్థానిక మంగళ రోడ్డు ఆర్ టి ఓ ఆఫీస్ సమీపంలో ఉన్న ఆశా కన్వెన్షన్ హాల్ లో మరల ఆత్మీయ గౌరవ సభను పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి రాష్ట్రం మరణాల నుంచి జేఏసీ నాయకులు పాల్గొంటారు. ప్రతి పల్లె నుంచి భారీగా మారాలందరూ తరలిరావాలని అలాగే మానవ సత్తాను చాటేందుకు అఖిలపక్ష మేధావులు విద్యార్థులు మహిళలు అందరూ ఐక్యము కండి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా స్థానిక ప్రెస్క్లబ్లో మాలల ఆత్మీయ గౌరవ సభ కరపత్రాలను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో మల్లారపు మధు ,తాళ్లపాక దాము, దుర్గని జయరాం , యనమల రాజేంద్ర ,అశోక రత్న తదితరులు పాల్గొన్నారు .

# మాజీ ఎంపీపీ సుచిత్ర ప్రకాష్ నాయుడు జన్మదిన వేడుకలు



బంగారుపాలెం ఏప్రిల్ 24 మనం న్యూస్. బంగారుపాలెం మండలం మాజీ ఎంపీపీ%అజూ%. సుచిత్ర ప్రకాష్ సతీమణి జన్మదిన సందర్భంగా గురువారం బంగారుపాలి మండలంలోని తెలుగుదేశం పార్టీ జనార్ధన్. గిరిబాబు. రమేష. హరి. సూరి. ప్రసాదు. రాధిక. దేవయాని. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా చిత్తూరులో మాజీ ఎంపీపీ %అజూ%. సుచిత్ర స్వగృహం నందు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు పంచిపెట్టారుఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో ప్రముఖ నటి మీనాక్షి చౌదరి.



తిరుమల,ఏప్రిల్24,మనం న్యూస్:శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని నటి మీనాక్షి చౌదరి దర్శించుకున్నారు. గురువారం వేకువజాము సుప్రభాత సేవలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల మీనాక్షి చౌదరిని చూసేందుకు ఆమెతో సెల్ఫీలు దిగేందుకు భక్తులు ఆసక్తి చూపారు. అనంతరం మీనాక్షి చౌదరి మీడియాతో మాట్లాడుతూ%ొ%..తిరుమల శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తిరుమల మళ్ళి మళ్ళి రావాలనిపిస్తుందని తెలిపారు. నాగ చైతన్య, నవీన్ పోలిసెట్టి లతో సినిమాలు చేస్తున్నట్లు వెల్లడించారు. మరికొన్ని చిత్రాలు త్వరలో ప్రకటిస్తానని తెలియజేశారు.

# ఉగ్రవాదులను ఉరితీయాలి



కురబలకోట, ఏప్రిల్ 24, మనం న్యూస్: పహల్గాం ఉగ్రదాడుల దాడిని నిరసిస్తూ గురువారం రాత్రి మండంలోని అంగళ్లు కూడలిలో కూటమి పార్టీల నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి దాడులతో భారతీయ స్ఫూర్తిని చెదరగొట్టలేరన్నారు. దాడిలో మృతి చెందిన వారికి ఆత్మ శాంతి కలగాలని ఆకాంక్షించారు. తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు కేంద్రం అండగా నిలవాలని కోరారు. ఈ దాడి అమానుషమని ఇలాంటి దారుణానికి ఒడిగట్టిన ఉగ్రవాదులను వెంటనే పట్టుకుని ఉరితీయాలన్నారు

## అనుమానా దస్పద స్థితిలో మహిళా కానిస్టేబుల్ మృతి



పోలీసు లాంచనాలతో దహన క్రియలు. చౌడేపల్లి ఏప్రిల్ 24 మనం న్యూస్: అనుమానస్పద స్థితిలో ఉరేసుకుని మహిళా కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది పోలీసులు కుటుంబ సభ్యుల కథనం మేరకు... చౌడేపల్లి పరిధిలోని గోసల కుర పలికి చెందిన లక్ష్మి 33 కుప్పం నియోజకవర్గం గుడిపల్లిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తోంది ఈ క్రమంలో ఈనెల 23న రాత్రి స్వగ్రామం గోసుల కురపల్లికి వచ్చింది ఇంట్లో అందరూ భోజనం చేస్తుండగా కొద్దిపాటి గొడవ జరిగింది దీంతో మనస్థాపానికి గురైన లక్ష్మి గదిలోకి వెళ్లి ఉరేసుకుని కుటుంబ సభ్యుల కంటపడింది వెంటనే వారు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు అందరితో స్నేహభావంతో ఉండే లక్ష్మి మృతి చెందడంతో పోలీసులు అటు గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు సిఐ రాంభూపాల్ ఎస్ఐ నాగేశ్వరరావు మహిళా కానిస్టేబుళ్లు సిబ్బంది లక్ష్మి మృతికి సంతాపాన్ని వ్యక్తం చేశారు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం పుంగునూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు కాగా లక్ష్మి దహనక్రియలను అధికార లాంఛనాలతో నిర్వర్తించారు

## వేసవి సెలవులలో
## టీటీడీ ఉద్యోగుల పిల్లలకు ఉచిత క్రికెట్ శిక్షణ
### టీటీడీ ఉద్యోగ సంఘాల నాయకులు ,సీనియర్ క్రికెట్ ప్లేయర్ చీర్ల కిరణ్

తిరుపతి ఏప్రిల్ 24 మనం న్యూస్ : ఈ వేసవి సెలవులలో టీటీడీ ఉద్యోగుల పిల్లలకు మరియు టీటీడీ విద్యాసంస్థ లలో చదువుకుంటున్న పిల్లల



%ఃడ% పశ్చిమ నియోజకవర్గం అమ్మాయిలు అబ్బాయి లు) 27.04.2025 వ తేది (ఆదివారం) నుండి 01.06.2025 వ తేది వరకు ఎస్ వి హై స్కూల్ క్రికెట్ గ్రౌండ్ నందు ప్రతి రోజు సాయంత్రం 6:00 గంటల నుండి 8:30 గంటల వరకు పిల్లలను క్రీడలలో ప్రోత్సహించడానికి క్రికెట్ లో ఎంతో అనుభవం ఉన్న సీనియర్ క్రికెట్ ప్లేయర్స్ భారత జట్టు మరియు ఆంధ్ర రంజీ జట్టులో ఆడుతున్న క్రికెట్ ప్లేయర్స్ తో కలిసి ఆడిన అనుభవం ఉన్న చీర్ల కిరణ్, మస్తాన్, సూర్య చే ఉచితంగా క్రికెట్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చీర్ల కిరణ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియచేసారు. ఆసక్తి గల టీటీడీ ఉద్యోగులు వారి పిల్లల పేర్లు మరియు టీటీడీ విద్యాసంస్థ లలో చదువుతున్న పిల్లల పేర్లు ఈ కింది నంబర్ లకు ఫోన్ ద్వారా కాని, వాట్సాప్ ద్వారా కాని నమోదు చేసుకోవాలని కోరారు.

(1.) చీర్ల కిరణ్ – 9989033100 ,(2.) మస్తాన్ – 96 52 988727. (3) సూర్య – 738–205–9520. పై తెలిపిన కోచ్ నెంబర్ల కు ఫోన్ చేసి మరింత సమాచారాన్ని పొందగలరని ఉద్యోగ సంఘాల అధ్యక్షులు చీర్ల కిరణ్ ఆ ప్రకటనలో తెలిపారు .

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 24 మనం న్యూస్: అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన ఎర్ర వారి పాలెం మండలం చింతగుంట పంచాయతీలో కలంకలం రేపింది. చింతగుంట పచ్చార్లవాండ్లపల్లి అటవీ సరిహద్దుల సమీపంలో కాంచన శ్రీకాంత్ (38) మృతి చెంది ఉన్నాడని గుర్తించారు . ఈ దురదృష్ట సంఘటన పలు రకాల కోణాలల్లో అనుమానస్పదంగా మారింది. రైతులు తమ పంట పొలాలను అడవి పందుల భారీ నుంచి కాపాడుకోవడానికి కరెంటు తీగలు అమర్చి ఉన్నారని, ఆ సమయంలో కరెంటు తీగలు తగులుకొని మృతి చెంది ఉన్నాడని నానుడిగా మారింది. మృతదేహం పై ఉన్న ఆనవాల్లును చూస్తే గురితప్పిన తూటా కు బలైనట్లుగా కనిపిస్తున్నట్లుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనప్పటికీ పోలీసుల విచారణలో నిజా నిజాలు నిగ్గ తేల్చాల్సి ఉంది.మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి,ఎర్రవారిపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పహల్గమా ఉగ్ర దాడిలో ప్రాణాలు వదిలిన భారతీయులకు నివాళులు.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 24,మనం న్యూస్. జమ్మూ, కాశ్మీర్ లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్ర దాడిలో అమాయక ప్రజలు, భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వారికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు. గాయపడిన వారికి త్వరితగతిన ఆరోగ్యవంతులవ్వాలని ఆకాంక్షించారు. దేశ భద్రత కోసం పని చేసే వారి త్యాగం ఎప్పటికీ మరువలేనిదని, ఇటువంటి హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్పీ మణికంఠ చందోల్ ఆకస్మిక తనిఖీ
### గుడిపాల పోలీస్ స్టేషన్‌లో విస్తృత పరిశీలన



గుడిపాల: ఏప్రిల్ 24 మనం న్యూస్ చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలోని నరహరిపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని సిబ్బంది విధి నిర్వహణ, నమోదైన కేసులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. అలాగే, స్థానిక శాంతి భద్రతల పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎస్పీ మణికంఠ చందోల్ మాట్లాడుతూ, ఇటీవల అధికార పార్టీ కార్యకర్తలపై జరిగిన హత్యలపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించిందని, వాటి వెనక ఉన్న కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం మండలంలో శాంతి భద్రతలు సంతృప్తికరంగా ఉన్నాయని, ప్రజలు నిశ్చింతగా ఉండవచ్చని చెప్పారు.ఈ తనిఖీకి సంబంధించిన మరిన్ని వివరాలను పోలీస్ విభాగం అధికారిగా ఎస్.ఐ రామ్మోహన్ వెల్లడించారు.

## ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు డాక్టర్ బాలాజీకి మాజీ ఎంపీ మధు పరామర్శ



ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు డాక్టర్ బాలాజీని సరోజినీ దేవి రోడ్డులోని ఆయన నివాసంలో గురువారం నాటి ఉదయం సిపిఎం మాజీ పార్లమెంటు సభ్యులు పెనుమల్లి మధు, జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కందారపు మురళీలు సంయుక్తంగా పరామర్శించారు. ఇటీవల డాక్టర్ బాలాజీ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటూ మామూలు స్థితికి చేరుకుంటున్న నేపథ్యంలో, సిపిఎం నేతలు ఆయన నివాసానికి వెళ్లి శీఘ్రంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## పచ్చాలమ్మ క్గాలనీలో ఆర్వో వ్గాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసిన ఇండస్ కాఫీ కంపెనీ.
### ప్లాంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఇండస్ కాఫీ కంపెనీ డైరెక్టర్ - హరేంద్రనాథ్ తర్వదార్.
### ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు చొరవ చూపిన చెన్నకేశవులని అభినందించిన గ్రామస్తులు.



బుచ్చినాయుడు కండ్రిగ ఏప్రిల్ 24, మనం న్యూస్: బుచ్చినాయుడు కండ్రిగ మండలం పచ్చాలమ్మ కాలనీలో గురువారం ఇండస్ కాఫీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను కంపెనీ డైరెక్టర్ హరేంద్రనాథ్ తర్వదార్, ఏజీఎం రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. పచ్చలమ్మ కాలనీకి చెందిన గాలి చెన్నకేశవ నాయుడు ఇండస్ కాఫీ కంపెనీ మేనకూరు నందు పనిచేస్తున్నాడు, చెన్నకేశవ తన ఊరికి ఆర్వో వాటర్ ప్లాంట్ అవసరం ఉందని కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా,వారు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన కంపెనీ యాజమాన్యానికి చెన్నకేశవ మరియు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియపరిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుధాకర్ నాయుడు, కన్నయ్య నాయుడు, ముని చంద్ర నాయుడు, మధు నాయుడు, కార్తీక్ నాయుడు, వీర రాఘవులు, పల్లమాల సర్పంచ్ రవణమ్మ, పచ్చాలమ్మ గుడి చైర్మన్ సురేష్ యాదవ్, గ్రామస్తులు మొదలగు వారు పాల్గొన్నారు...

## ఉప ముఖ్యమంత్రి కి వీడ్కోలు.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 24,మనం న్యూస్. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రేణిగుంట



విమానాశ్రయం లో జనసేన శ్రీకాళహస్తి ఇంఛార్జి వినుత కోటా వీడ్కోలు పలికారు. పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో కావలి వాసి మధుసూదన రావు సోమిశెట్టి మృతి చెందారు. పవన్ కళ్యాణ్ గురువారం మధ్యాహ్నం మధుసూదన రావు భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయం కి విచ్చేసిన ఆయనకు వినుత దంపతులు, జనసేననాయకులు వీడ్కోలు పలికారు.

## హాస్పిటల్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్.

గుడిపాల ఏప్రిల్ 24 మనం న్యూస్ చిత్తూరు జిల్లా గుడిపాల మండల పరిధిలోని



చీలాపల్లి సిఎంసి హాస్పిటల్‌ను జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సందర్శించారు. ఈ సందర్శన హాస్పిటల్ అ ది. కా ొ ంలతో మాట్లాడుతూ వైద్యం, ంో గ ొ ంలక ొ ం అందించబడుతున్న సా క ొ ర్యాల ె ్వు తెలుసుకున్నారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సహకరించేందుకు సిద్ధంగా ఉంటుందని ఎస్పీ తెలియజేశారు.ఈ సందర్శనలో సిఎంసి హాస్పిటల్ అడ్మిన్ ప్రిన్స్, హెచ్ ఓ డి శఅలెక్స్, కార్యక్రమంలో గుడిపాల ఎస్.ఐ. రామ్మోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు



శాంతిపురం మండలం ఏప్రిల్ 24 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా గురువారం కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల పరిధిలోని తుమ్మిసి మరియు మొరసనపల్లి గ్రామ పంచాయతీలలో మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల పరిశీలకులు డాక్టర్ వెంకటేష్,కన్నన్ ల పర్యవేక్షణలో పార్టీ అధ్యక్షుల నియామక ప్రక్రియ కొనసాగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కష్టపడే ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన పదవులు,గుర్తింపు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ చంద్ర,చలపతి స్వామి,ఉదయ్ కుమార్,ఆర్.ఎస్.మణి, నారాయణ స్వామి, గోపాల్,నాగరాజు,పి.వి.నాగరాజ్,రమేష్,శ్యామలమ్మ,హేమ,రూప తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ యాదవ్ కి మాజీ ఎమ్మెల్యే నివాళి.



శ్రీకాళహస్తిరూరల్, ఏప్రిల్ 24,మనం న్యూస్. పెంకులపాడు గ్రామంలో మద్దు రమేష్ యాదవ్ అనారోగ్యంతో మరణించారు. పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన తో పాటు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేశారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్,కంట ఉదయ్ కుమార్, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, పగడాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్యను పెంచడానికి ఈ డి తో చర్చించిన ఎమ్మెల్యే.



సత్యవేడు, ఏప్రిల్ 24,మనం న్యూస్: ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్యను పెంచాలని సాంఘిక సంక్షేమ శాఖ ఈడీ చెన్నయ్యని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. గురువారం తిరుపతి లోని సాంఘిక సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకుని ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమని, అధిక సంఖ్యలో ఎస్సీ లు ఉన్నారని వివరించారు.ఈ క్రమంలో ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్య సత్యవేడు కు తక్కువగా ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, తన నియోజవర్గంలోని ఎస్సీ జనాభాకు అనుగుణంగా రుణాల సంఖ్యను పెంచి ఎస్సీ లను ఆదుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.తన విజ్ఞప్తికి సాంఘిక సంక్షేమ శాఖ ఈడీ చెన్నయ్య సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

## తాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్న సర్పంచ్ మనోహర్
### త్యాగలగుంట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్న వైనం



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 24 మనం న్యూస్: చిన్నగొట్టిగల్లు పంచాయతీలో తాగునీటి సమస్యలను తలెత్తునియకుండా ప్రజలకు సకాలంలో తాగునీటి అందించడంలో సర్పంచ్ మనోహర్ చేస్తున్న సేవలు బేషుగ్గా ఉన్నాయి. చాలా రోజుల క్రితం త్యాగలగుంట గ్రామస్తులకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడం వల్ల చాలా ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు తెలపడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ మనోహర్ మోటారును రిపేర్ చేసి తక్షణమే తాగునీటి ని అందించారు. తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించడంతో ఆ గ్రామస్తులు సర్పంచ్ మనోహర్ సేవలు పై హర్షాతి హర్షం వ్యక్తం చేశారు.

## బంగారుపాలెం డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



బంగారుపాలెం ఏప్రిల్ 24. మనం న్యూస్: బంగారుపాళ్యం మండలం చంద్రశేఖరపురం పిఎసిఎస్ ఏవో ఆఫీస్ నందు సొసైటీ పి ఐ సి ఎం బాబు, సీనియర్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ సొసైటీ నందు రైతులు రుణాలు ఎలా పొందాలి, వారికి సొసైటీ నుంచి ఎన్ని రకాల రుణాలు అందుబాటులో ఉన్నాయో, రుణాల కొరకు రైతులు ఎలాంటి హామీ పత్రాలు సొసైటీ వారికి సమర్పించాలి అనే విషయంపై బంగారుపాళ్యం డిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజు శ్రీవాత్సవ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ ఉమా, ఏవో చిట్టిబాబు, చంద్రశేఖరపురం పిఎసిఎస్ పి ఐ సి ఎం. బాబు, బంగారుపాలెం డిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజు శ్రీవత్సవ, సూపర్వైజర్ రాజశేఖర్, సీఈఓ కే. రామ్మూర్తి, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు ఎం. నాగరాజు నాయుడు, శెట్టేరి పంచాయతీ సర్పంచ్ అనిల్ కుమార్, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, రెవెన్యూ డిపార్ట్మెంట్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## సాకిరి కుటుంబానికి చెవిరెడ్డి పరామర్శ

చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 24 మనం న్యూస్: భాకరాపేట సర్పంచ్ సాకిరి భూపాల్



కుటుంబాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరామర్శించారు. గత రెండు వారాల క్రితం సాకిరి భూపాల్ చిన్నాన్న సాకిరి శివమూర్తి,మహాలక్ష్మి (సభిత ) ఏకైక కుమారుడు డాక్టర్ మనస్వి సాయి కార్తీక్ రష్యాలో మృతి చెందిన సంఘటన తెలిసిందే. ఆయన కర్మ క్రియలకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సాకిరి కుటుంబానికి వచ్చి పరామర్శించారు . ఎంపీపీ యుగంధర్ రెడ్డి సిడిసిఎంఎస్ మాజీ చైర్మన్ సామకోటి సహదేవరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిన్నగొట్టిగల్లు మండల కన్వీనర్ సింహాల మోహన్, డివిజనల్ పార్టీ అధ్యక్షుడు తమ్మిశెట్టి గురుశంకర్, పార్టీ సీనియర్ నాయకుడు సీతాపతి, సుధాకర్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్కా హరి నాథ్ పలువురు ప్రముఖులు మృతుడు డాక్టర్ మనస్వి సాయి కార్తీక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## చంద్రగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా కుంభ నాగరాజ



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 24మనం న్యూస్: చంద్రగిరి మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా ఎర్రవారిపాలెం మండలానికి చెందిన కుంభ నాగరాజ ఎన్నికైయ్యారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కుంభ నాగరాజ స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనపై నమ్మకంతో చంద్రగిరి మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా నియమించిన ఎమ్మెల్యే పులివర్తి నానికి, మండల కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలుతో చైర్మన్ గౌస్ భాష ఆధ్వర్యంలో చంద్రగిరి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసులో మాధవరెడ్డి అరెస్ట్



రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసులో అన్నమయ్య జిల్లా మదనపల్లె రెడ్డీస్ కాలనీకి చెందిన వైసిపి నేత, రైస్ మిల్ మాధవ రెడ్డిని గురువారం రాత్రి తిరుపతి సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. సిఐడి డిఎస్పి కొండయ్య నాయుడు కథనం మేరకు.. గత ఏడాది జూలైలో జరిగిన ఫైళ్ళ దగ్ధం కేసులో ఏ టు ముద్దాయిగా ఉన్న మాధవరెడ్డి కండిషన్ బెయిలుపై బయట తిరుగుతూ ఉన్నాడు. ఈ కేసులో ఇప్పటికే సబ్ కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ గౌతం తేజ్ ను సీఐడి అధికారులు మూడు నెలల క్రితం అరెస్టు చేయగా ఈ రోజు మాధవరెడ్డిని సిఐడి అధికారులు అరెస్టు చేసినట్లు తెలిపారు.. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని చెప్పారు

